# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 09 జూన్ 2025


## జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**: మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**



**బద్వేలు, జూన్ 8, ప్రభాత వార్త**

రాష్ట్ర రాజధానిపై దిగజారుడు రాజకీయాలు చేస్తూ మహిళలను కించపరిచే విధంగా దుష్ప్రచార దాడి చేయించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమరావతిలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీలను అవమానించడం, ప్రముఖ బౌద్ధ క్షేత్రంపై దాడి చేయించినందుకు కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించేందుకు ఇలాంటి రాజకీయాలు చేయడం తగదన్నారు. ఆచార్య నాగార్జునడు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి అని, ప్రముఖ బౌద్ధ క్షేత్రం అమరావతి శాతవాహనుల రాజధాని అమరావతి అని బడుగు బలహీనవర్గాల అధికంగా ఉన్న ప్రాంతం నవ్యాంధ్ర రాజధాని అమరావతి అని ఇంతటి పవిత్రమైన అమరావతిపై సాక్షి ఛానల్ లో తప్పుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆమె మండిపడ్డారు. అమరావతి పై దుష్ప్రచార దాడి చేయించినందుకు మహిళలను కించపరిచేలా మాట్లాడించినందుకు జగన్ రెడ్డిని వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బడుగు, బలహీన వర్గాలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## వీక్షకులను అలరించిన చిన్నారుల నృత్యాలు..

**కడప కార్పొరేషన్, జూన్ 8 ప్రభాతవార్త:**

కడప శిల్పారంలో ఆదివారం ఆటవిడుపులో భాగంగా అక్కడి సాంస్కృతిక కళావేదిక మీద సంబంధిత పరిపాలనాధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నగరానికి చెందిన అఖిల్ డాన్స్ మాస్టర్ సారథ్యంలో చిన్నారులు వివిధ జానపద.. కూచిపూడి.. సినిమా పాటలకు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి... అలాగే జబర్దస్త్ రన్నింగ్ రాజు.. హర్షిత కామెడీ స్కిట్లు విశేషంగా అలరించాయి.




# రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**రూ.11.7 కోట్లతో నియోజకవర్గంలో రింగ్ రోడ్ల అభివృద్ధి... ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డ అభివృద్ధి చేయుటకు మంత్రివర్యులు రాయచోటి పట్టణంలోని కడప రింగ్ రోడ్డు నందు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటివేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డను రూ.11.07 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారి కృషితో రాబోయే రోజులలో నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్నీ మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేంపల్లి రాయచోటి మధ్య ఆగిపోయిన రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటి వని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమ పాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గత ఏప్రిల్, మే, మాసాలలో అధికంగా ఉన్న నీటి సమస్య పరిష్కరించేందుకు రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతన బోర్లు వేసి త్రాగు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాధాన్యత క్రమంలో పలు గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతనితిన్ గట్కరి గారి నేతృత్వంలో నేషనల్ హైవే రోడ్లకు ఒక మహర్దశ వచ్చిందన్నారు. గువ్వల చెరువు ఘాట్ నందు టన్నెల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

**రాజంపేటలో ఎట్టకేలకు ఢిల్లీ వెళ్లే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు**

# ఈనెల 11 నుంచి స్టాపింగ్

**రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త**




పార్లమెంటు నియోజకవర్గం కేంద్రమైనా , రెండు దశాబ్దాలుగా రాజంపేట మీదుగా దేశ రాజధాని న్యూఢిల్లీకి వెళ్లే రైలు ఉన్నా ఆపని పరిస్థితి. ఎట్టకేలకు రైల్వే బోర్డు రాజంపేట ను కరుణించింది. ఈనెల 11 నుంచి రాజంపేటలో ఢిల్లీ వెళ్లే సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(12707) రైలు నిలుపుదల ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆదివారం స్థానిక రైల్వే అధికారులకు సమాచారం అందింది.ఈనెల 11న మొదటిసారిగా రాజంపేటలో ఆగే సంపర్క్ క్రాంతి రైలు ప్రారంభత్సవ కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ రైలు ఆపేందుకు ఉత్తర్వులు జారీ అయినా సాంకేతిక కారణాలతోను, ఇతర కారణాలతోనూ అమలు కాలేదు. ప్రతి బుధవారం తిరుపతిలో ఉదయం 5.30 బయలుదేరే ఈ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రేణిగుంటకు5.53 కు చేరుతుంది.రాజంపేటకు 6.30 గంటలకు చేరుతుంది. కడపకు ఆరు 7.28కి వెళుతుంది. ఎర్రగుంట్లకు 7. 58 కి వెళుతుంది. ఆ తర్వాత తాడిపత్రి, డోన్, కర్నూలు ,గద్వాల్ మహబూబ్ నగర్ మీదుగా కాచిగూడ కు సాయంత్రం 6.20 గంటలకు చేరుతుంది. గురువారం సాయంత్రం ఢిల్లీకి సాయంత్రం 6:35కు చేరుతుంది. ఇదే రైలు 12708 ఢిల్లీ నుంచి ఉదయం 5:20 కి బయలుదేరుతుంది. రాత్రి 8 గంటలకు రాజంపేటకు చేరుతుంది. ఈ సమయాన్ని అధికారికంగా రైల్వే బోర్డు ఇంకా అప్లోడ్ చేయాల్సి ఉంది.

# మండల అభివృద్ధి కృషి చేస్తాం

**చమర్తి జగన్ మోహన్ రాజు**

**సిద్ధవటం జూన్ 8 ప్రభాతవార్త**

సిద్ధవటం మండల అభివృద్ధి కోసం సహకారంతో పనిచేద్దామని అన్నమయ్య టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు మండలంలోని భాకరాపేట గ్రామంలో ఆదివారం టిడిపి నేత చెంచయ్య నాయుడు స్వగృహంలో ఏర్పాటుచేసిన టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశంలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు మాట్లాడుతూ టిడిపిలో వర్గాలు అంటూ ఏమీ లేవని అందరూ కలిసికట్టుగా పనిచేసి మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు టిడిపి నేత సుగవాసి బాల సుబ్రమణ్యం పార్టీకి రాజీనామా చేయడంతో పార్టీ కోసం అందరూ కృషిచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలని మండలంలో ఉన్న సమస్యలను ప్రతి ఒక్కటి పరిష్కారం చేస్తామని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా అని తెలిపారు నూతనంగా పార్టీలోకి ఎవరైనా చేరాలంటే పార్టీ అనుమతి కచ్చితంగా తీసుకోవాలని చిన్న చిన్న సమన్వయ లోపం వల్ల జరిగిన ఎలక్షన్లో రాజంపేట అసెంబ్లీ టికెట్ అభ్యర్థి ఓటమి చెందాడని పార్టీ కార్యకర్తల కృషి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత చెంచయ్య నాయుడు, , ఏపీ పంచాయతీరాజ్, ఛాంబర్, ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ, కుప్పాల వెంకటసుబ్బయ్య, పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి, యువ నాయకులు రాజా నాయుడు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, పల్లె సుబ్బరాయుడు జ్యోతి సుబ్బారెడ్డి రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణం బుడ్డాయి పల్లెలో అత్యాధునికంగా నిర్మించిన గీతాంజలి హైస్కూల్ నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ఛైర్మన్ శ్రీయా రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు శివ రామిరెడ్డి, ఛైర్మన్ శ్రీయా రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల 21వ వార్షికోత్సవం సందర్భంగా నూతన, స్వంత భవనంలోకి పాఠశాల మారడం, ఎమ్మెల్యే, తదితరుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం ఆనందకరమన్నారు. ప్రధానంగా తమ పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థుల మేధాశక్తిని పెంచేందుకు క్రీడలు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు ఆధ్యాత్మిక తరగతి గదులు అన్ని వసతులతో నూతన భవనాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు కోనేటి ప్రదీప్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వాసు, మదన్, బాల సుబ్బారెడ్డి, వద్దిరెడ్డి రామ మునిరెడ్డి, మోహన్ రావు, సుధీర్ నాయుడు, పల్లేటి ప్రభాకర్ రెడ్డి, రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడే అన్నమయ్య థీమ్ పార్కులో యోగాంధ్ర

**రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త**



తాళ్ళపాక అన్నమయ్య థీమ్ పార్క్ లో సోమవారం అత్యంత వేడుకగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి తెలుగు ప్రముఖ వాగ్గేయకారుడు.. పదకవితా పితామహుడు.. తిరుమలేశుని పై 32 వేల సంకీర్తనలు రచించి జగత్ ద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య నడయాడిన నేలలో... ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడింది. ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ అన్నమాచార్యుల జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద జూన్ 9న సోమవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు.

**ఈఏపి సెట్ లో ...**

## కడప విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకుల పంట

**ఇంజనీరింగ్ లో 16, 37, 52 ర్యాంకులు మనకే**

**రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త**

ఏపీ ఈఏపీ సెట్ లో కడప జిల్లా విద్యార్థులు ర్యాంకులు పంట పండించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు నమోదు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎప్పుడు రాని ర్యాంకులు ఈసారి పెద్ద ఎత్తున వచ్చాయి. జిల్లా కేంద్రమైన కడప చిన్న చౌక్ కు చెందిన మొలకల జశ్వంత్ రెడ్డి 16 ర్యాంక్, మంచాల కృష్ణ హర్షిత్ 37 ర్యాంకు, ఎర్రగుంట్లకు చెందిన రాచకుండు గురు వెంకట తేజ యాదవ్ 52 ర్యాంకు సాధించారు. అలాగే ప్రొద్దుటూరు కు చెందిన చుండి శ్రీ సహస్ర 58వ ర్యాంక్ , కుళ్లిపోయిన మని సాయి యాదవ్ 61 దక్క వాసు తేజ 61వ ర్యాంకు, పందిల్లపల్లి ప్రణయ సాయి ముఖేష్ 70 ర్యాంకు, కరణన్ పూర్వజ్ 84 ర్యాంక్ సాధించారు .అలాగే అట్లూరుకు చెందిన లక్కిరెడ్డి చరివిత 75 ర్యాంకు సాధించింది. అలాగే మహమ్మద్ 16 ర్యాంక్, శ్రీకాంత్ రెడ్డి 106 ర్యాంక్, వెంకట గణేష్ 119 సాధించారు. కడపకు చెందిన చిరువెళ్ళ హర్షిత్ శరన్ 126 ర్యాంకు సాధించారు. అంతేకాకుండా అగ్రికల్చర్ లో జయంత్ రెడ్డి 48 ర్యాంక్, సందీప్ 85 ర్యాంక్ సాధించారు.



## ముఖ్య మంత్రి గారూ! ఏమి ఘన కార్యం చేశారని విజయోత్సవ ర్యాలీలు : డాక్టర్ నర్రెడ్డి

**వేంపల్లి: జూన్ 08 (ప్రభాత వార్త):**



ఏడాదిపాలన పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 12 వ తేదీన టిడిపి కూటమి 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఏమి ఘన కార్యాలు చేశారని తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు.కేవలం సంవత్సర కాలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినందుకా? విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15480 కోట్ల రూపాయల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపి వీర బాదుడు బాధినందుకా, మండలానికి నాలుగు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీని చేసి ఇంటికొక త్రాగుబోతును తయారు చేస్తున్నందుకా? రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్గా తయారు చేసినందుకా? రాష్ట్రాన్ని డ్రగ్గాంధ్ర ప్రదేశ్ గా,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చినందుకా? నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను నమ్మించి మోసగించినందుకా? తల్లికి వందనం హామీని అమలు చేయకుండా తల్లులను, పిల్లలను నమ్మించి మోసగించినందుకా? అన్నదాత సుఖీ భవ హామీని అమలు చేయకుండా అన్న దాతలను నమ్మించి మోసాగించినందుకా? ఆడ బిడ్డ నిధిని అమలు చేయకుండా ఆడబిడ్డలను నమ్మించి మోసగించినందులకా? యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయనందుకా? ఉపాధ్యాయుల,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ నందుకా? రాష్ట్రానికి సంజీవినీ లాంటి ప్రత్యేక హోదా సాధించనందుకా? రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ సాధించ నందుకా? కడప జిల్లా లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం,దుగరాజపట్నం ఓడ రేవు నిర్మాణం తదితర విభజన చట్టం లోని అంశాలను అమలు చేయనందుకా? తెలుగు దేశం పాలనలో రాష్ట్రం లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేకుండా చేసినందుకా? ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నరేంద్ర మోడీ వద్ద తాకట్టు పెట్టినందుకా? టిడిపి కూటమి పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి కన కన మండే నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని తులసి రెడ్డి అన్నారు. విజయోత్సవ ర్యాలీలు చేసుకునే అర్హత టిడిపి కూటమి పార్టీలకు ఏమాత్రం లేదని తులసి రెడ్డి తేల్చి చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**బద్వేలు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :**

అట్లూరు మండలం లింగాలకుంటచెరువు మలుపు వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోరుమామిళ్ల మండలం రౌతు పల్లి కి చెందిన బత్తెన రమణయ్య , అదే మండలం రేపల్లె గ్రామానికి చెందిన సిరివెళ్ల రామ్మోహన్ లు కడప నుంచి బద్వేలు వైపు వస్తుండగా లింగాలకుంట మలుపు వద్దకు రాగానే బద్వేల్ నుంచి కడపకు వెళ్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న వారిరువురికి తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే దీనిని గమనించిన స్థానికులు అంబులెన్స్ లో స్థానిక సీమంక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీమాంక్ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయాలై ఒకరికి తల వెనుక మరొకరికి మొఖం పైన పూర్తిస్థాయిలో గాయాలు అవడం వలన వెంటనే వారికి సంబంధించిన వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకువెళ్లాలని 108 ద్వారా కడపకు తరలించారు.

**తంబళ్లపల్లె మండలంలో**

# ఎర్రచందనం డంపింగ్ కలకలం.

**అన్నగారి పల్లె సమీపంలో డంపింగ్. టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం**

**నలుగురు నిందితులు అరెస్ట్.**

**తంబళ్లపల్లె జూన్ 8 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండల శివార్లలోని అన్నగారి పల్లి సమీపంలోని వంక గట్టులో ఎర్రచందనం డంపింగ్ తోబాటు నలుగురు నిందితులు టాస్క్ ఫోర్స్ పోలీసులకు చిక్కిన విషయం తంబళ్లపల్లె మండలంలో కలకలం రేగింది. శనివారం సాయంత్రం తిరుపతి టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాలతో డిఎస్పి బాలిరెడ్డి సారథ్యంలో ఆర్ ఐ చిరంజీవిలకు చెందిన ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీం పక్కా సమాచారంతో బురకాయలకోట అటవీ ప్రాంతం చేరుకొని స్థానిక ఫారెస్ట్ అధికారులు జయప్రసాదరావు, మోహన్ రెడ్డి, షబీనా తాజ్ సహకారంతో వేపూరు కోట ఫారెస్ట్ బీట్ పరిధిలో డంపింగ్ పాయింట్లు తనికీ చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ఎక్కా సమాచారంతో అన్నగారి పల్లి సమీపంలోని వంక గట్టు వద్ద కాపు కాసారు. అప్పటికే ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంతో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు దాడి చేసి అక్కడే ఉన్న నలుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ములకలచెరువు మండలం సోంపల్లి కు చెందిన సుధాకర్, రాజు గారి పల్లి కి చెందిన లక్ష్మీపతి నాయుడు, పెద్దమండెం మండలం కురవపల్లి కి చెందిన మల్లికార్జున, కురబల కోట మండలం మధ్యాహ్నం వారి పలుకు చెందిన సురేందర్ రెడ్డిలతోబాటు ద్విచక్ర వాహనం 48 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయం తరలించారు. టాస్క్ ఫోర్స్ సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రచందనం తంబళ్లపల్లె ప్రాంతంలో ఎక్కడ దొరకదు అయితే ఈ ఎర్రచందనం డంపింగ్ కు అనువైన ప్రాంతంగా ఎంచుకొని స్మగ్లర్లు ఇక్కడ దాచి ఉంటారని తెలుస్తోంది. ఏది ఏమైనా తంబళ్లపల్లె ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కలకలం తో స్థానిక ప్రజలు ఉలిక్కిపడుతున్నారు.



# వైభవంగా శ్రీ భూనీళా సమేత వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు




**చిట్వేలి, మే 8, ప్రభాతవార్త:**
స్థానిక మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారం నందు వెలసి ఉన్న శ్రీ భూనీళా సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఏకాంత సేవ, శేష వాహనంపై ఊరేగారు. పది రోజులు పాటు( జూన్ 16) వరకు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు స్వామి అమ్మ వార్లు విశేష అలంకారంలో, ప్రత్యేక వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. జూన్ 11న బుధవారం ఉదయం మోహిని తిరుక్కోలం, రాత్రి గరుడసేవ, 12 గురువారం సాయంత్రం కళ్యాణోత్సవం, 13 శుక్రవారం ఉదయం 9:00 కి రథోత్సవం (తేరు), 15 ఆదివారం సాయంత్రం 4:00 కు తోట ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రామ పెద్దలు తెలియపరిచారు. ప్రతిరోజు కోలాటం, కూచిపూడి,భరతనాట్యం తదితర విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ పెద్దలు తెలిపారు.

# హరాభరా కబాబ్



**కావలసినవి :**
శనగపిండి-పావుకప్పు,
బంగాళదుపంలు-మూడు,
బచ్చలి తరుగు-రెండు
కప్పులు, పచ్చి బఠాణీలు-
అరకప్పు, పచ్చిమిర్చి-రెండు, అల్లం- అంగుళం ముక్క, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్

పౌడర్- చెంచా, చొప్పున, గరం మసాలా-పావు చెంచా, నూనె, ఉప్పు-తగినంత, జీడిపప్పు-చారెడు.

**తయారీ :** కడిగిన బచ్చలికూరను రెండు నిమిషాలు వేడి నీళ్లలో ఉంచి, తీసి చల్లటి నీళ్లలో వేయాలి. నిమిషం తర్వాత నీళ్ల వడకట్టేసి.. సన్నగా తరిగి పక్కనుంచాలి. శనగపిండిని తక్కువ సెగ మీద కాస్త వేయించి.. మంచి వాసనరాగానే దించేయాలి. బంగాళదుంపలు, పచ్చి బఠాణీలను ఉడికించు కోవాలి. అల్లం, పచ్చిమర్చిలను కచ్చాపచ్చా దంచాలి. ఒక పాత్రలో బచ్చలి తరుగు, పొట్టు తీసిన బంగాళదుంపలు, ఉడికించిన బఠానీలు, అల్లం మిర్చి ముద్ద వేసి పప్పుగుత్తితో మెదపాలి. అందులో శనగపిడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్ పౌడర్, గరం మసాలా, ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో వడల్లా చేసి, ఒక్కో దాని మీద జీడిపప్పులు

## నూతన కమిటీలను క్షేత్ర స్థాయిలో వేగవంతం చేద్దాం



**పీలేరు జూన్ 8 ప్రభాతవార్త :**
జూలై 7 న ఎమ్మార్పియస్ జెండా ఆవిష్కరణ లు గ్రామస్థాయిలో అన్ని సామాజిక వర్గాలతో విజయవంతం చేద్దాం... అని దుడ్డు రామకృష్ణ మాదిగ ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్నాడు జిల్లా ఇంచార్జ్ అన్నారు పెదకూరపాడు నియోజకవ్నర్గ క్రోసూరు మండ్నల లో MRPS మరియు అనుబంధ సంఘాల మండల సమావేశం నందిగామ దేవదాస్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా దుడ్డు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ... అభినవ అంబేద్కర్, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు.... క్రోసూరు మండలం లోని 16 మాదిగ పల్లెల్లో ప్రతీ ఒక్క గ్రామానికి చెందిన ఇంచార్జ్ లు అందరూ ఈ క్షణం నుండే గ్రామ స్థాయిలో ఎమ్మార్పియస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నూతన కమిటీ నిర్మాణాలను వేగవంతం చేయాలని అదేవిదంగా ప్రతీ గ్రామం లో ఎమ్మార్పియస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతీ గ్రామంలో ఎమ్మార్పియస్ జెండా ఆవిష్కరణలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో క్రోసూరు మండలం లోని ముఖ్య నాయకులు MRPS మాజీ మండల అధ్యక్షులు కొడవాటి కృపారావు, వేమవరపు జీవన్ మాదిగ, బొక్కా జాన్ పాల్ మాదిగ, గొర్రెప్పటి స్వామీ మాదిగ, దుద్దుల అక్కులు మాదిగ, చిలక రవి మాదిగ, రేపూడి ప్రభుదాస్ మాదిగ, చిలక సుల్తాన్ మాదిగ, నందిగామ సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పరిటాల వెంకటసుబ్బయ్య

**బద్వేల్ అర్బన్ జూన్ 08 ప్రభాతవార్త :**



కడప జిల్లాలో అనేకమంది ఆర్యవైశ్యులు వ్యాపారస్తులు చాలీచాలని వ్యాపారాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారని నిరుపేద ఆర్య వైశ్య వ్యాపారస్తులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరయ్యే విధంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అన్నారు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ దుండే రాకేష్ ప్రొద్దుటూరు నగరానికి వస్తూ ఉండగా మార్గమధ్యంలో బద్వేల్ లో ఆయనను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు,ఈ సందర్భంగా పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కడప జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అర్హులైన పేద వైశ్యుల వ్యాపారాల ప్రత్యేక కార్పొరేషన్ రుణాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఈ ప్రాంతంలో ఆర్యవైశ్యుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు, అనంతరం ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి నిరుపేద ఆర్యవైశ్య వ్యాపారస్తులు అందరికీ వైశ్య కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసే విధంగా తాము కృషి చేస్తామన్నారు, ప్రొద్దుటూరులో లైబ్రరీ ప్రారంభోత్సవానికి రావడం జరిగిందన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుల మతాలకు అతీతంగా సంక్షేమ పరిపాలన జరుగుతుందన్నారు,రాబోవు రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రత్యేక రుణాలు ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు, ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చిన తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ లు..పరిటాల వెంకట సుబ్బయ్య , నంద్యాల నాగేంద్ర తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రామకృష్ణ

**బద్వేలు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :**
ఆదివారం లింగాలకుంట చెరువు కట్ట మలుపు వద్ద కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి, విషయం తెలుసుకున్న అట్లూరు ఎస్సై రామకృష్ణ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదాలకు గురైన రెండు వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ ఘటనలో ఇరువురుకి మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలియజేశారు

## ఎంసెట్ ఫలితాలలో డా.బి జె యస్ ఆర్ మరియు సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాలల విద్యార్థుల ర్యాంకుల హోరు

**బద్వేలు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన (ఎంసెట్) ఫలితాలలో బద్వేల్ పట్టణం లోని డా .బి జె.యస్.ఆర్. మరియు సుభాష్ గాయత్రీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యం లో జరిగిన ఎంసెట్ షార్ట్ టర్మ్ ప్రోగ్రామ్ నందు ఎంసెట్ కోచింగ్ తీసుకున్న ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు యం. నందిని 5374, ఎ. పూజిత 5544, బి. త్రివేణి 5902, జె.క్రిష్ణ సాయి 8387, జి. నాగ చైతన్య 10541, యం. సి గణేష్ 13303, వై. వరుణ్ కుమార్ 17531, ఇ. శ్రీ జ్యోతి 19926, ర్యాంకులు సాధించి బద్వేల్ పట్టణంలో అగ్రగామి గా నిలిచారు. ఇందుకు కారకులైన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపకులను డా . బి.జె.యస్.ఆర్. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, సుభాష్ గాయత్రి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు బి.వీరశేఖర్ రెడ్డి, బి. శివ శంకర్ రెడ్డి, ఎన్. సుబ్బరాయుడు, బి. గురవయ్య , బి.సుదర్శన్‌రెడ్డి, జి. వినోద్, ఎ .పోలిరెడ్డి, ఎన్. నరసింహ, కె. మస్తాన్ రెడ్డి, అర్. సురేష్ బాబు, కె. రామకృష్ణ, పి. జాకీర్ హుస్సేన్, కె. రాయుడు , ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..

**తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడ డం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శన‌మిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్ర దాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణం లోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మధురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..**



**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానికి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగ దారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు.. వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించు కోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యావరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.



వాటిని

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణా ళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగు తున్నా. అలాగే మా వారి ప్రోత్సాహం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. ◻

# వారిపై చెడు ప్రభావం పడేలా..



**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్లు లేనప్పుడో,ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. ◻

# వర్షాకాలంలో వంటింట్లో !

**ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది.**
**లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.**

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికకా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు.కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చుకోవడంతో పాడవకుండా ఉంటాయి. అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్లలో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముండి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు,ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.



**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచు తుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు.

# అరచేతులు మృదువుగా..

**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి.కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది. పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది. ◻



## ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి



**ఎడ్యుకేషన్ జూన్ 8 ప్రభాతవార్త :**
ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన విన్నవించారు. ప్రభుత్వం నిర్ణయించినట్లుగా వెబ్ ఆప్షన్ల ద్వారా బదిలీలు నిర్వహించినట్లయితే ఒక్కొక్క ఉపాధ్యాయుడు వేలకొలది బదిలీ స్థానాలను ఆప్షన్స్ చేయవలసిన రావడం చాలా కష్టతరంగా ఉంటుందని, అందువల్ల వాటి స్థానే గతంలో ఉపాధ్యాయ సంఘాల చర్చలు సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మాన్యువల్ పద్ధతిలోనే బదిలీ నిర్వహించాలని, వారిని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు . వారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరికల రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డయ్య రెడ్డి తదితరులులు పాల్గొన్నారు.

## టోర్నీ విజేతను అభినందించిన ఎమ్మెల్సీ



**పులివెందుల, జూన్ 8, ప్రభాత వార్త:**
గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టు టోర్నమెంట్ లో కడప జిల్లా జట్టు విజయం సాధించడం పట్ల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందించారు. జట్టు సభ్యులకు పులివెందుల లో ఆయన స్వగ్రూహం లో అభినందించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిధి గ్రూహంలో భోజన ఏర్పాటు చేశారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రీడా పోటీలకు తాను పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభంజన్ రెడ్డి, టీం సభ్యులు శేషు, అరుణ్, షరీఫ్, ఓబులేసు, మధు సీనియర్ రిపోర్టర్ అప్పిరెడ్డి, భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన పంపిణీకి నమోదు ప్రక్రియ

**తొండూరు జూన్ 8 ప్రభాతవార్త):**
మండలంలోని రైతు సేవా కేంద్రాలలో వేరుశనగ విత్తనకాయలకు రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బు చెల్లించవలెను ఈ సీజన్కు టి సి జి ఎస్ 16 94, 6 రకాలను 40 సబ్సిడీతో కేజీ విత్తనానికి 55.80. నారాయణి రకం 40 సబ్సిడీతో కేజీ విత్తనానికి 57 రూపాయలు అందించడం జరుగుతున్నది. రైతు సోదరులకు అర ఎకరం ఉన్నవారికి ఒక బస్తా ( 30 కేజీలు) ఒక ఎకరా ఉన్న వారికి రెండు బస్తాలు ఒక ఎకరానికంటే ఎక్కువ ఉన్నవారికి గరిష్టంగా మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుంది.( 30 కేజీల) కే సిక్స్ టి సి జి ఎస్ 16 94 రకం, 1674 రూపాయలకు అలాగే 30 కేజీల నారాయణరకం 1710 రూపాయలు చొప్పున మండలానికి 180 క్వింటాళ్ల టి సి జి ఎస్ 1694 వశిష్ట, 60 కింటాలు నారాయణి, 45 క్వింటాళ్ల కే సిక్స్ లు కేటాయించడం జరిగింది. విత్తన కాయలు కావలసిన రైతులు మీ యొక్క ఆధార్ ఫోన్ నెంబర్ మరియు చెల్లించవలసిన డబ్బు తీసుకొని సంబంధిత రైతు సేవ కేంద్రాలలో సంప్రదించి వారి యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కార్మికుల జీతాలు పెంచాలి

**వాల్మీకి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు డిమాండ్**




సమ్మెలో పాల్గొన్న వాల్మీకిసంఘ నాయకులు

**మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :**
ఏపి మున్సిపల్ ఇంజనీరింగ్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేస్తూ స్థానిక మదనపల్లె మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలసి వాల్మీకిసంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా మున్సిపల్ కార్మికుల డిమాండ్లను నెరవేరుస్తామని ఎన్నికల ముందు హామీలు ఇస్తూ గెలిచిన తరువాత హామీలను నెరవేర్చడ లేదన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అవుట్‌సర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, 8గంటల పనిసమయాన్ని అమలు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దల జయసింహా, నాయకులు ఉడుం శంకర్, ముక్కండ్ల జగదీష్, నిర్మలమ్మ, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనకాయలు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**రామసముద్రం జూన్ 8 ప్రభాతవార్త**
వేరుశనగ విత్తనకాయలు కోసం 09 వ తేది నుండి రామసముద్రం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వేరుశెనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏ ఓ మోహన్ కుమార్ తెలిపారు . ఇందుకోసం రైతులు వారి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, ఓటీపీ కోసం ఫోన్ తెచ్చి బయోమెట్రిక్ వేసి విత్తనాల డబ్బు ముందుగానే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మండలంకు వేరుశనగ 1060 క్వింటాళ్లు కేటాయించారని. ముందుగా డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పంపిణీ చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయినతరువాత ప్రభుత్వం నిర్ణయించిన తేదీల్లో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విత్తనాలు కొనుకున్న రైతులు తప్పనిసరిగా తమ పొలంలో వేసుకొని ఆన్లైన్‌లో పంట నమోదు చేయించుకోవాలన్నారు.

## మేరువ రామాంజనేయులు నివాళు

**పోరుమామిళ్ల రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:**
పోరుమామిళ్ల రేంజి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నందు ( వెంకటాపురం ఏరియా బీట్ ఆఫీసర్ గా) విధులు నిర్వహిస్తూ ఉన్న మేరువ రామాంజనేయులు బద్వేల్ కు వెళ్తూ రోడ్డు మార్గములో హార్ట్ స్ట్రోక్ కు గురై అక్కడికక్కడే ప్రాణములు కోల్పోవటం చాలా బాధాకరం. వీరి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై విషం చిమ్మిన కృష్ణంరాజును కఠినంగా శిక్షించాలి




**ప్రొద్దుటూరు జూన్ 8 ప్రభాతవార్త**
ఆంధ్రుల కలల రాజధాని అమరావతి ప్రాంత మహిళలను కించపరుస్తూ అణిచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజును తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రొద్దుటూరు మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆచార్య నాగార్జున ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి అని ప్రముఖ బౌద్ధ క్షేత్రం శాతవాహనుల రాజధాని అమరావతి అని బడుగు బలహీన వర్గాలకు అధికంగా ఉన్న ప్రాంతం నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరావతి అని అన్నారు ఇంతటి పవిత్రమైన ప్రముఖమైన అమరావతిపై సాక్షి ఛానల్ లో నీచాతి నీచమైన దుష్ప్రచారం చేయడం మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాక్షి యాజమాన్యానికి తగదన్నారు. తక్షణమే మీడియా మరియు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు మహిళలను కించపరుస్తూ నీచ వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వ మీద, అమరావతిని వేశ్యల రాజధాని అని ఒక నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానించారని అన్నారు 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడిపడిన రాష్ట్ర రాజధాని అమరావతిపై విషం చిమ్మడం సరికాదన్నారు మూడు రాజధానులు అని ప్రజలను ముప్పు తిప్పలు పెట్టిన వైసీపీకి 11 సీట్లకే పరిమితం చేసినా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు ఇటువంటి నీచులు సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు కేవలం జగన్ కుంభకోణాలపై ప్రజల దృష్టి మళ్లించడానికి అమరావతిపై విషపూరితమైన దాడి చేయించారని విమర్శించారు. స్వార్థ రాజకీయాల కోసం ఇంత నీజానికి దిగజారిన జగన్ వైఖరిని ప్రజలు మేధావులు ప్రజాసంఘాలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్ ఎస్సీ కమిషన్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలని కోరారు భవిష్యత్తులో ఇలాంటి నీచ ప్రచారాలు జరగకుండా ఉండాలంటే ప్రజలందరూ నిరసన తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ సమావేశంలో 33 వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి 29వ వార్డు కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితా రెడ్డి లు పాల్గొన్నారు.

# ఇరువర్గాల ఘర్షణలో 10 మందికి గాయాలు

**మదనపల్లెక్రైం, జూన్ 8 ప్రభాతవార్త :**
మహిళకు సంబంధించి జరిగిన పంచాయితీలో రెండు గ్రామల మధ్య ఉద్రిక్తత నెలకొంది. రెండు వర్గాల మధ్య జరిగిన దాడిలో 10 మంది గాయపడ్డారు. ఈ దాడిలో ఎర్రబోయినపల్లికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ చిన్న వెంకప్ప (67), కె వెంకటరమణ (45), యశ్వంత్ (25), సుధాకర్ (35), గంగాధర్ (40), కె.గంగాధర్ (30), విశ్వనాథ్ (40), శ్రీరాములపల్లికి చెందిన వైసిపి నెల వెంకటప్ప (65), మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని మదనపల్లె, పుంగనూరు ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. రామసముద్రం మండలంలోని ఎర్రబోయినపల్లికి చెందిన ఓ మహిళ ఇటీవల ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి రెండు గ్రామల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇరుగ్రామల పెద్దలు పంచాయితీలు చేసిన ఉపయోగం లేకపోవటంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో శనివారం ఎస్ఐ రెండు గ్రామల వారితో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అప్పటి వరకు ఎవరు ఘర్షణలకు పాల్పడవద్దని సూచించి పంపేశారు. అయితే శనివారం రాత్రి ఇళ్ల వద్దకూ వెళ్లే సమయంలో శ్రీరాములపల్లి వద్ద రెండు వర్గాల వారు కర్రలు, రాళ్లు, కత్తులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 10 మంది గాయపడగా, వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఎస్ఐ రవికుమార్ రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

### పరామర్శించిన ఎమ్మెల్యే...

టిడిపి నాయకులు గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా బాధితులను పరామర్శించారు. దాడులకు పాల్పడిన శ్రీరాముల పల్లి గ్రామస్థలను తక్షణం అరెస్ట్ చేసి వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని సూచించారు. అలాగే వారిని మండలం నుంచి బహిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గాయపడిన బాధితులకు చికిత్సల కోసం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.

## డైరెక్టర్లను సన్మానిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు



డైరెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

**పీలేరు జూన్ 8 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలోని కలికిరి మండలంలో మండల MRPS సీనియర్ లీడర్ మంద గురుప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో కలికిరి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్,మరియు డైరెక్టర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో AMC నూతనంగా ఏర్పాటు అయిన వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ మాలతి , మా ఆత్మీయుడు మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ అయినటువంటి శ్రీనివాసవర్మ మరియు అదే విధంగా మా మాదిగ సామాజిక వర్గానికి చెందిన కలికిరి పెద్ద మాదిగ పల్లి రాంబాబుకి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇవ్వడం చాల సంతోషంగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు వినోద్,మనోజ్,గంగూరాజ్, మహిళ నాయకురాలు పద్మజ, రెడ్డప్ప, రవీశ్వర,వెంకటరమణ,బాలకృష్ణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**పెండ్లిమర్రి, జూన్ 8, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. 1985 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలనాటి బాల్యస్మృతులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పోతు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు నడక, యోగా వంటివి తప్పకుండా చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుడైన పీర్ల గంగన్న మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు క్షీణిస్తున్నాయని ఆ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగూరి బాలిరెడ్డి, గంగిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, నాగరాజు, బాబాసాహెబ్, రామాంజనేయరెడ్డి, నారాయణరెడ్డి, ఓబులమ్మ, ధనలక్ష్మి, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

### అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్‌రావులు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- బిజేపీ మహిళా నాయకురాలు మెరుగు అరుణకుమారి డిమాండ్**

**జమ్మలమడుగు, జూన్ 8, ప్రభాతవార్త:**
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 34వేల ఎకరాల భూములు ఇవ్వడానికి అక్కడ రైతులు ముందుకు వస్తే ఆ ప్రాంత మహిళలు ముందు వరుసలో నిలబడి భూములు ఇచ్చిన మహిళల త్యాగాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి దేవతల రాజధానిగా అభివర్ణిస్తే రాజకీయ విశ్లేషకుడు కృష్ణంరాజు, పత్రికా విశ్లేషకులు కొమ్మినేని శ్రీనివాస్‌రావులు మహిళలను గౌరవించాల్సింది పోయి వారిని వేశ్యలుగా సంబోధించడం అత్యంత దుర్మార్గమని బీజేపీ మహిళా నాయకురాలు మెరుగు అరుణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో బుద్ధుడు, జక్కన, దలైలామాలు తిరిగిన నేలని ఏపీ పూర్ణకుంభానికి ప్రతీకగా పేరున్న ఆ ప్రాంతాన్ని ఆ ప్రాంత ప్రజల్ని అవమానిస్తే ఐదున్నర కోట్ల ఆంధ్రులను అవమానించినట్లేనని ఆమె తెలిపారు. కృష్ణంరాజు మరియు కొమ్మినేని శ్రీనివాసులు పరుష పదహంకారంతో అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, లక్ష్మీదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్ఎన్ఎల్ టవరు తగిలి గేదె మృతి

**పెండ్లిమర్రి, జూన్ 8, ప్రభాతవార్త:**
మండలంలోని గుర్రాల చింతలపల్లె గ్రామంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ టవరుకు గేదె తగిలి మృతి చెందిన సంఘటన ఆదివారం చేసుకుంది. గేదె మేతకు వెళ్లి టవరును తగిలి విద్యుత్తు ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గేదె యజమాని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ అధికారులకు స్థానిక ప్రజలు విద్యుత్తు సరఫరా అవుతోందని పలు మార్లు తెలిపినా పట్టించుకోకపోవడంతోనే ఈ దారుణం జరిగిందన్నారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

## పిఎస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ విజేతగా పిఎస్ క్రికెట్ టీం



**చిట్వేలి,జూన్ 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తిరుమల శెట్టిపల్లి, సి ఎం రాచపల్లి చెరువు వద్ద నిర్వహించిన పిఎస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్లో ఫైనల్ విజేతగా పిఎస్ క్రికెట్ టీం గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. గత నెల 11 నుంచి నిర్వహించిన ఈ టోర్నమెంట్లో 40 టీంలు పాల్గొనగా, ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ నందు చిట్వేలి కె ఎస్ అగ్రహారం కు చెందిన కేఎస్‌ఏ లెవన్,పిఎస్ ఎలెవెన్ జట్లు తలపడగా కేఎస్ లెవెన్ 10 ఓవర్లలో 59 పరుగులు సాధించగా, పిఎస్ ఎలెవన్ జట్టు 7 ఓవర్లలోనే 60 పరుగులు సాధించి విజయం సాధించిందన్నారు. ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు బొక్కసం సునీల్, కొలా సిద్దు పాల్గొని ప్రారంభించగా, కోలా ప్రశాంత్ విన్నర్, రన్నర్లకు బహుమతులు ప్రధానం చేశారు. నిర్వాహకులు దాడిశెట్టి విజయ్ మాట్లాడుతూ మిత్రులు ప్రవీణ్,శివ ల జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ టోర్నమెంటుకు ఆర్థిక సహాయం బొక్కసం సునీల్, కోలా సిద్దు రాయల్, భోజన సదుపాయం కల్పించిన తాతంశెట్టి ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షులు మల్లెం హేమంత్ కుమార్ మరియు భూమా సుబ్రహ్మణ్యం,పెంచల ధనుంజయ, పెంచల్ కుమార్ మరియు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు మాధ్యమ పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి

**ప్రొద్దుటూరు అర్బన్ , జూన్ 8, ప్రభాతవార్త :**
తెలుగు మాధ్యమ పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి అని తెలుగు భాష పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం ప్రముఖ పాత్రికేయులు రామోజీ రావు ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాష పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామోజీరావు సిని, సాహిత్య, పత్రిక, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేశారు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా సందేశాత్మక చిత్రాలను నిర్మించారు. తెలుగు భాషా వ్యాప్తికి ఈనాడు దినపత్రిక ద్వారా ఘననీయమైన సేవ చేశారు. అంతటితో తృప్తిచెందక తెలుగువెలుగు,బాలభారతం మాసపత్రికలను నడిపి తెలుగు భాషాభిమానుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారు. 2018సంవత్సరంలో మేము చేసిన విన్నపంతో భాషోపాధ్యాయుల ఉన్నతీకరణకు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారని గుర్తుచేసుకున్నారు. తెలుగు మాధ్యమం పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కడప జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు కపన రమణ, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయులు సాయి కుమార్, రామోజీ అభిమానులు ఒంటేరు భాస్కర్ రెడ్డి, షేక్షావలి, కొండా తదితరులు పాల్గొన్నారు.



రామోజీరావుకు నివాళి అర్పిస్తున్న ఒంటేరు, తదితరులు

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన కుప్పాల



**సిద్దవటం జూన్ 8 ప్రభాతవార్త :**
మండలంలోని మాధవరం1 పంచాయతీ పరిధిలో ఉన్న SKR ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవ భాగంగా ఆదివారం వృషభ రాజములచే నిర్వహించిన బండలాగుడు పోటీలను ఏపీ పంచాయతీ పంచాయతీరాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య పోటీల ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ. 50 వేలు వైయస్సార్ జిల్లా చాపాడు మండలం రాజువారి పేట గ్రామానికి చెందిన లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎద్దు గెలుపొందాయి. రెండవ బహుమతి రూ.30వేలు కడప రూపవారిపల్లె గ్రామానికి చెందిన బొజ్జ విద్య ఓబుల్ రెడ్డి ఎద్దు మూడవ బహుమతి రూ.20 వేలు బద్వేల్ మండలం కుమ్మరి కొట్టాలకు చెందిన వినుకొండ రఫీ, వల్లూరు మండలం శీతోరుపల్లి గ్రామానికి చెందిన చందా ప్రణీత్ కుమార్ రెడ్డి ఎద్దు సంయుక్తంగా పోటీలో పాల్గొని సాధించారు. నాలుగో బహుమతి అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం వరదాయ పల్లి గ్రామానికి చెందిన దత్త శ్రీరాములు ఎద్దులు రూ.10వేల రూపాయలను గెలుచుకున్నారు. ఈ బహుమతులను మొదటి బహుమతి రూ.50 రాజంపేట పార్లమెంటు జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ రెండవ ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పల వెంకటసుబ్బయ్య రూ.30 వేలు,మూడో బహుమతి టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి చలపాటి చంద్ర నేత రూ.20 వేలు,నాలుగో బహుమతి జనసేన కూటమి యువనేత దేరంగుల శ్రీకాంత్ రూ.15 వేలు బహుమతులను అమ్మవారి గుడి వద్ద అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఖాజీపేట వాసి మృతి...

**ఖాజీపేట, జూన్ 08, ప్రభాతవార్త:**



తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని ఒక ప్రక్క డిగ్రీ చదువుతూనే ఇంకో ప్రక్క నౌకరీ చేసుకుంటున్న వ్యక్తిని మృత్యువు కాటేసింది. వివరాల్లోకి వెళితే..ఖాజీపేట మండలం చెముళ్లపల్లి గ్రామానికి చెందిన కైపు సుబ్బరాయుడు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఇతనికి నలుగురు సంతనాం. ఇరువురు కుమారులు, ఇరువులు కుమార్తెలు. అందులో పెద్దవాడు కైపు నాగేంద్ర ప్రసాద్. నాగేంద్ర ప్రసాద్ చిన్న నాటి నుండి తల్లిదండ్రుల కష్టాన్ని గమనిస్తూ పెరిగారు. ప్రస్తుతం డిగ్రీ చదువుకుంటూ తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండేందుకు ఒక ప్రైవేట్ ట్రావెల్స్‌లో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం నాడు తాను పనిచేస్తున్న ట్రావెల్స్‌లోని బస్సులో చిత్తూరు నుండి హైదరాబాద్‌కు బయలుదేరారు. కర్నూలు సమీపంలోకి రాగానే వేగంగా వెళ్తున్న బస్సు ముందు వెళ్తున్న వాహనాన్ని దాటే క్రమంలో డ్రైవర్ ప్రక్కన కూర్చున్న క్లీనర్ నాగేంద్ర ప్రసాద్ నియంత్రణ కోల్పోయి బస్సు ముందు భాగానా ఉన్న అద్దం మీదపడి అద్దం పగిలి బస్సు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదన, బాధ వర్ణణాతీతం. గ్రామస్థులతో కలివిడిగా ఉంటున్న వ్యక్తి మరణించడంతో గ్రామస్థులు సైతం విషాదంలో మునిగారు.

## 10వ తేదిన చేపల వేలంపాట

**దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్-1, 2లో ఉన్న చేపల వేలంపాటను ఈ నెల 10వ తేదిన నిర్వహిస్తున్నట్లు వృక్ష శాఖ అధికారులు తెలిపారు. రిజర్వాయర్-1, 2లో 1434 ఫసలికి గాను ఈ వేలం పాట నిర్వహిస్తారని, చేపల వేలంపాట దక్కించుకున్న వారు ఈ నెల 30వ తేదిలోగా చేపలు పట్టుకోవచ్చని అన్నారు. చేపల వేలంపాట మైదుకూరు మండలం గంజికుంట గ్రామ సచివాలయం నందు జరుగుతుందని పాల్గొనే వారు తమ ఆధార్ కార్డుతో రూ.5వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. నిబంధనల మేరకు రిజర్వాయర్‌లలో చేపలు పట్టుకోవలసి ఉంటుందని తెలిపారు.

## జీలుగ, పెసర విత్తనాల పంపిణీ జరిగేనా?

**దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కేసీ కాలువ, తెలుగుగంగ, గొట్టపు బావుల కింద ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపైన జీలుగ, పెసర, జనుము విత్తనాలు పంపిణీ చేసేవారు. పచ్చి రొట్టె విత్తనాలు అయిన ఈ 3రకాల విత్తనాల పంపిణీ ఈ ఖరీఫ్ సీజన్‌కు జరుగుతుందా లేదా అని వరి రైతులు సందిగ్ధావస్థలో ఉన్నారు. గతంలో జూన్ మొదటి వారంలో ఈ విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేసేవారు. అవసరమైన రైతులు ముందుగా తమ పేరు నమోదు చేసుకొని నగదు చెల్లిస్తే అనంతరం విత్తనాలు రైతుకు చేరేవి. అయితే ఇంతవరకు ఈ విత్తనాల పంపిణీపై వ్యవసాయ శాఖ నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని తెలుస్తోంది. కేవలం మండల వ్యవసాయ అధికారులు ప్రతిపాదనలు పంపారే తప్ప అక్కడి నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 600క్వింటాళ్ల వరకు మండలంలో వరి సాగు చేసే రైతులకు జూన్ మొదటి వారంలోనే పంపిణీ చేశారు. ఈ ఏడాది ఇప్పఇవరకు వాటిపై ఎటువంటి స్పష్టత రాలేదు. పంపిణీ చేస్తారా లేదా అనే విశయాన్ని కూడ వ్యవసాయ అధికారులు చెప్పలేక పోతున్నారు. ఈ విశయంపై మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ దువ్వూరు మండలానికి 800క్వింటాళ్ల విత్తనాలు అవసరం అని ప్రతిపాదనలు పంపామని అందులో 500క్వింటాళ్ల జీలుగలు, 200క్వింటాళ్ల పెసర, 100క్వింటాళ్ల జనుము విత్తనాలు అవసరం అవుతాయని ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు తెలిపారు. అయితే ఇంతవరకు ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదని వస్తే పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం

**పెద్దమండెం జూన్ 8 ప్రభాతవార్త**
మండలంలో ఆదివారం ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాన్ని మదనపల్లె హెల్పింగ్ మైండ్స్ కార్యనిర్వాహకుడు ఆధ్వర్యంలో ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఒక్కరూ తమ రక్తం యొక్క గ్రూపును తెలుసుకోవాలని అన్నారు ప్రమాదంలో జరుగు తున్నప్పుడు రక్త సరఫరాకు ముందు చూపుగా ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలని అన్నారు గత 12 సంవత్సరాలుగా మదనపల్లెలో హెల్పింగ్ మీన్స్ ఆధ్వర్యంలో బాధితులకు రక్తాన్ని ఉచితంగా సల్పరా చేయడం జరుగుతుందన్నారు ఆదివారం సుమారు 100 మందికి పైగా రక్త వర్గీకరణ చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్త వర్గీకరణ గ్రూప్ వాలంటీర్ రామచంద్ర నాయుడు సిబ్బంది చరణ్ చైతు కిరణ్ నగేష్ మహబూబ్ సున్ని తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రామాపురం, జూన్ 8, ప్రభాతవార్త**
రామాపురం, ఏ.పీ. మోడల్ స్కూల్‌లో 201516 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు, 2025 జూన్ 8వ తేదీ ఆదివారం నాడు తమ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం (గెట్ టుగెదర్) నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుమతినిచ్చిన జిల్లా విద్యాశాఖాధికారికి మరియు ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్యామలా దేవికి పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# విద్యలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి



ప్రొద్దుటూరు జూన్ 8 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి విద్యలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని తొగటవీర క్షత్రియ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ముఖ్య అతిథులు విద్యార్థులను ఆశీర్వదించారు. తొగటవీర క్షత్రియ ఉద్యోగులు మరియు వృత్తిని సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది బాలికలకు 21 మంది బాలురకు మొత్తం 44 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు సంఘం అధ్యక్షులు డాక్టర్ కుండా నాగరాజు ఆధ్వర్యంలో అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. బాల బాలికలకు విడివిడిగా ప్రధమ బహుమతిగా 5000 ద్వితీయ బహుమతిగా 3000 తృతీయ బహుమతిగా 2000 రూపాయలు నగదు ప్రోత్సాహం అందించామన్నారు మిగిలిన విద్యార్థులకు 1500 మరియు 1000 రూపాయలు కన్సోలేషన్ క్రింద అందించామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టుకోగల పుల్లయ్య డాక్టర్ కులసాల సుధాకర్ తొగట వీర క్షత్రియ కడప జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ సతీమణి ప్రభావతి హాజరైనట్లు తెలిపారు ముఖ్య అతిథులతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సంఘం గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులకు తొగటవీర క్షత్రియ కుల బాంధవులకు మరియు ఆర్థిక సహాయం అందించిన దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు డాక్టర్ కుండా నాగరాజు కార్యదర్శి గంగారపు రాధాకృష్ణమూర్తి కోశాధికారి ఉమ్మడిశెట్టి నందగోపాల్ మరియు కార్యవర్గ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

లక్కిరెడ్డిపల్లి : జూన్ 08 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తనయుడు రాయచోటి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనముల మదన్ మోహన్‌తో కలిపి అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ప్రతేక సమావేశం నిర్వహించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకొని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. త్రాగునీటితో బాధపడుతున్నటువంటి అనేక గ్రామాల్లో ఇప్పటికే బోర్లు వేపించి, మోటర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్లు ఏర్పాటు చేసి రోడ్ల కనెక్టివిటీ ని పెంచి రవాణా వ్యవస్థను పరిచారు మెరుగుపరిచారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని, వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం రేషన్ డీలర్ల ద్వారా సరఫరా జరుగుతుందని తెలిపారు. అర్హులైన వితంతువులకి పింఛను నమోదు కోవాలని వారికి వెంటనే కూటమీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరు అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదన్మోహన్ తో పాటు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, బిజేపీ మండల అధ్యక్షుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు, దేవానందరెడ్డి, యాగంటి సుధీర్, సిద్ధక వెంకట్రామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, కృష్ణయ్య, గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, గోవిందు వెంకటేష్, కిట్టు, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్,ముక్తార్ అహ్మద్, లక్ష్మీనారాయణ యోగాంజనేయరెడ్డి కదిరిప్ప నాయుడు,మూగి వెంకటరమణ, రామాంజనేయులు, రెడ్డి, మల్లి, దండే శీను, బుల్లెట్ రాజు, రామాంజినేయులు, రెడ్డప్ప, కాలవ ఆనంద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి ని సన్మానిస్తున్న మండల టిడిపి నాయకులు

## ఆర్‌ఎస్‌ఎస్‌కు అగ్రి ఎక్సలెంట్ అవార్డు



పులివెందుల,జూన్8, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రానికి చెందినటువంటి నవ నిర్మాణ్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో పులివెందులకు చెందిన స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆర్ రామిశెట్టి శివశంకర్ కు ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డును ఆదివారం ప్రధానం చేశారు. హైదరాబాద్ నగరం లోని కొంపల్లి సుందర్ ఎడ్యుకేషనల్ అకాడమీ లో నవనిర్మాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరువాక అగ్రి ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్రముఖ సినీ నటుడు,మాజీ మంత్రి అయిన బాబు మోహన్ , ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ప్రముఖ సినీ నటి, బిజెపి నాయకురాలు కవిత, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి , నవ నిర్మాన్ ట్రస్ట్ ఫౌండర్ పొన్న రాంబాబు , బిగ్ బాస్ సెవెన్ విజేత పల్లవి ప్రశాంత్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ రైతులకు రైతంగానికి స్వతంత్రశాస్త్రవేత్త అయిన డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న కృషిని ప్రశంసించారు అలాగే మిగిలిన అతిథులు కూడా రైతాంగానికి చేస్తున్న సేవలను ఎంతగానో కొనియాడారు. నవనిర్మాణ ట్రస్ట్ ఫౌండర్ పొన్న రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ లాంటి స్వతంత్ర శాస్త్రవేత్తల అవసరం ఈ దేశానికి ఎంతో ఉందన్నారు. ఆయనను సత్కరించడం తమకు ఎంతో సంతోషాన్ని కలగ జేసిందన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ రైతులకు తాను చేస్తున్న సేవలను గుర్తించుకొని తనను అభిమానంతో పిలిపించి సన్మానించిన నవనిర్మాణ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోనే కాకుండా దక్షిణ భారత దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో రైతులకు సేవ చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రముఖులు శాస్త్రవేత్తలు రైతు సోదరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి



విజేతలకు మేమేంటోలు అందిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు.

చిట్వేలి, జూన్ 8, ప్రభాతవార్త:

చదువుతోపాటు మానసిక,శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే ఆటల్లోనూ ప్రతి విద్యార్థి రాణించాలని రూరల్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాల నందు, మాస్టర్ శివాజీ, బ్లాక్ బెల్ట్ గ్రహీత షవేని ఆధ్వర్యంలో టైక్వాండో నందు శిక్షణ పూర్తి చేసుకుని, పురోగతి పరీక్షల్లో నెగ్గిన విద్యార్థిని,విద్యార్థులకు కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య తో కలిసి ధ్రువపత్రాలు, మెమెంటోలు ప్రధానం చేశారు. సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు దైనందిక జీవితంలో అత్యంత అవసరమన్నారు. పిల్లల అభిరుచులకనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో సి హెచ్ ఎస్ బాధ్యులు గాడి ఇంతియాజ్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రుణాలు మంజూరు చేయాలని వినతి

బద్వేల్ అర్బన్ జూన్ 08 ప్రభాతవార్త :

కడప జిల్లాలో అనేకమంది ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారని నిరుపేద ఆర్యవైశ్య వ్యాపారస్తులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరయ్యే విధంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య కోరారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ డుండే రాకేష్ ప్రొద్దుటూరు నగరానికి వస్తూ ఉండగా మార్గమధ్యంలో బద్వేల్ లో ఆయనను వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ దూండీ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ఆర్య వైశ్యులకు కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో లైబ్రరీ ప్రారంభోత్సవానికి రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పరిపాలన జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రత్యేక రుణాలు ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చిన తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన
## వారిపై చర్యలు తీసుకోవాలని

పీలేరు జూన్ 8 ప్రభాతవార్త:

మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీలేరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ, మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వారు పీలేరు సిఐ యుగంధర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్ట్, సాక్షి టీవీ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస రావు, జర్నలిస్టు కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అమరావతి మహిళలను వేశ్యలుగా సాక్షి మీడియా డిబేట్లో కృష్ణంరాజు మాట్లాడటం దానికి కొమ్మినేని శ్రీనివాసరావు వంత పలకడం అత్యంత సిగ్గుచేటని చెప్పారు. దేవతల రాజధాని అమరావతి మహిళలపై వేశ్యల రాజధాని అంటూ కించపరిచే విధంగా మాట్లాడిన కృష్ణంరాజుకు బహిరంగంగా ప్రభుత్వం శిక్షించాలని అన్నారు. మహిళలు, సభ్య సమాజం తలదించుకునేలా డిబేట్ లో సాక్షి మీడియాలో వచ్చిన కథనాలపై వెంటనే విచారణ జరిపి వారిని శిక్షించాలని మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలను అవమానించడం, వారి ఆత్మాభిమానం మీద దాడి చేయడం ఆరు ఏళ్లుగా అమరావతి మీద చేస్తున్న విష ప్రచారం చేయడం, తల్లి, చెల్లి వంటి మహిళల్ని అవమానించిన వాళ్ళందరూ కాలగర్భంలో కలిసిపోయారనే సత్యాన్ని గ్రహించే స్పృహ కూడా జగన్మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతమ్మ, రమాదేవి, షమ, వనిత, మీనా, చంద్రలేఖ, చంద్రకళ, ప్రభావతి, వనజ, కుమారి, చంద్రమ్మ అనురాధ శారదమ్మ, లోకేశ్వరి, వాణి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



పీలేరులో సిఐకి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

## త్వరలో జనసేన పార్టీ పూర్తి స్థాయి కమిటీలు

### జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :

త్వరలో జనసేన పార్టీ తరపున పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరులో ఆదివారం జనసేన పార్టీ మహిళ సర్పంచ్ కారుమంచి సంయుక్త నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్రని మాదాసు మురళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జూన్ జూలై లోపు పార్టీలో కష్టపడే వారికి కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తారని, నామినేటెడ్ పోస్ట్ పూర్తిస్థాయిలో కేటాయిస్తారని.. పార్టీ పటిష్ట పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి చేరుస్తూ వాటిని పరిష్కారం అయ్యేలా ప్రతి ఒక జనసేన పార్టీ కార్యకర్త కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారన్నారు. ఆయనతో భేటీ అయిన వారిలో జనసేన పార్టీ నాయకులు పగిడాలా చంద్రశేఖర్, రాముడు తదితరులు ఉన్నారు.



భేటీ అయిన జనసేన నాయకులు

## వెలుగులో యోగ దినోత్సవ సమావేశ్



యోగాసనాల కార్యక్రమంలో కమీషనర్

మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రుల పిలుపు మేరకు మదనపల్లె రూరల్ మండలం కోళ్ళబైలు అమ్మచెరువుమిట్టలో ఉన్న వెలుగు సంస్థలో 11వ అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగా సమావేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ యోగా సమావేశ్ కార్యక్రమం మే 21నుంచి జూన్ 21వరకు నిర్వహిస్తారని ఇందులో భాగంగానే వెలుగు సంస్థలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగా మాస్టర్ డాక్టర్ అనితలక్ష్మి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సిద్దిస్తుందన్నారు. అనంతరం డాక్టర్ అనితలక్ష్మి పర్యవేక్షణలో విద్యార్థులచేయోగాసనాలు చేయించారు. అనంతరం డాక్టర్ అనితలక్ష్మి, కమీషనర్‌లను వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి శాలువతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు జె.దివ్య, సచివాలయ అడ్మిన్ నియాజ్ సచివాలయ సిబ్బంది, వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీత, వార్డెన్ స్వీటి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు

పీలేరు జూన్ 8 ప్రభాతవార్త :

అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పీలేరు ప్రజా రవాణా శాఖ (ఆర్టీసీ) డిపో మేనేజర్ నిర్మల తెలిపారు. ఆదివారం డిఎం స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈనెల 10న పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. యాత్రికులు ముందస్తుగా ఆన్లైన్ ద్వారా టికెట్లను రిజర్వేషన్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామని చెప్పారు. టికెట్లు అవసరమైన వారు ఆన్లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకోవచ్చుని, ప్రయాణికుల రద్దీని బట్టి 5 నుండి 10 బస్సులు వరకు కూడా నడపడానికి మీ ఆర్.టి.సి సిద్ధంగా ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం బస్ స్టేషన్ మేనేజర్ ని నేరుగా కానీ, సెల్ నెంబర్ 9441774743 కు కాల్ చేసి కానీ సంప్రదించవచ్చుని వివరించారు. ప్రజల అవసరాల కోసం బస్సులను బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని కూడా తెలియజేశారు. ఈ అవకాశాన్ని పీలేరుతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని, సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని డిఎం తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ గాయత్రి
## జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

బద్వేల్ అర్బన్ జూన్ 08 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ప్రతిభ అవార్డుల్లో కడప జిల్లా బద్వేల్ లోని శ్రీ గాయత్రి జూనియర్ కాలేజీ నందు చదువుతున్న పి,సృజన 2025 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో 1000 మార్కులకు గాను 953 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన మా విద్యార్థిని ప్రతిభ అవార్డుకు ఎంపికైనందుకు సంతోషిస్తున్నాము గత పది సంవత్సరాలుగా తమ కళాశాల నుండి అనేకమంది విద్యార్థులు ఇలా ప్రతిభ అవార్డులు ఎందరో గతంలో అందుకున్న దాఖలాలు ఉన్నాయి ఈ ప్రతిభ అవార్డు రావడానికి అహర్నిశలు కష్టపడి కృషిచేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాము ప్రతిభ అవార్డు వచ్చిన ఈ సందర్భంలో మా విద్యార్థిని సృజనను ఘనంగా సన్మానించడం జరిగినది అదే విధంగా కరస్పాండెంట్ కత్తెరపల్లె రామ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లెముల లక్ష్మీనారాయణ మరియు గౌరవ సలహాదారులు గంగిరెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివినప్పుడే ఇటువంటి మంచి ఫలితాలు సాధించగలుగుతారన్నారు రాబోవు రోజుల్లో కూడా ఇదే ఫలితాలలో ముందుకు పోయే విధంగా విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అప్పుడే కళాశాలకు, ఆధ్యాపకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చిన వారవుతారని అనంతరం పలువురు విద్యార్థులను వారు అభినందించారు.

## వైభవంగా ముగిసిన మరిణమ్మ తల్లి తిరుణాల..

టి సుండుపల్లె, జూన్ 8, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రాయవరం గ్రామపంచాయతీ జంగంపల్లిలో వెలసిన మరిణమ్మ తల్లి తిరుణాల ఉత్సవాలు శనివారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ఉదయాన్నే ప్రత్యేక పూలు, పట్టు వస్త్రాలు మరియు బంగారు ఆభరణాలతో అలంకరించి అభిషేకములు మరియు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గావుపట్టుట, పుట్ట బంగారు తెచ్చి పూజించడంతోపాటు పొంగు పాలు తెచ్చి పొంగ పెట్టడం, సిద్దులకు ఒక్కపొద్దు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కుబడుల్లో భాగంగా రాత్రి డప్పు వాయిద్యాలతో కోలాటాలతో బాణసంచా కాలుస్తూ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ తో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసేందుకు చాందిని బండ్లు ఏర్పాటు చేశారు.

## నిరుద్యోగ సమస్య నిర్మూలనకు మెగా డీఎస్సీ

చిన్నమండెం, జూన్ 8 ప్రభాతవార్త :

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి చాలా మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. వీరందరికీ జాబ్ మేళాల ద్వారా అర్హత మేరకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# బద్వేలులో ఉచిత శిబిరం

బద్వేలు, జూన్ 8 ప్రభాతవార్త



నగరంలోని బద్వేల్ మైదుకూరు రోడ్డు నందు పోలేరమ్మ గుడి ఎదురుగా శ్రీ హంసినీ ఫిజియోకేర్ ఆసుపత్రి నందు డాక్టర్ దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు థైరాయిడ్ బిపి షుగర్ ఎముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్లు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు
## నగదు, ప్రతిభా పురస్కారాలు..



కడప కార్పొరేషన్ జూన్ 8 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని, ఏకాగ్రతతో చదివి, పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సుబ్రమణ్యం విద్యార్థులకు సూచించారు. 202425 విద్యాసంవత్సరానికి గాను 10వ తరగతి, ఇంటర్మీడియట్ విభాగంలో అత్యుత్తమ మార్కులతో ర్యాంకులు సాధించిన 47 మంది పద్మశాలీయ విద్యార్థినీ, విద్యార్థులకు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కడప వద్మశాలీయ కళ్యాణ మండపంలో నగదు, ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం పద్మశాలీయ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అవ్వారు వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు అవ్వారు సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి వున్న ప్రతిభను మరింతగా పెంపొందించేలా ఏకైక ధ్యేయంతో విద్యలో రాణించిన వారికి గత 19 సంవత్సరాలుగా నగదు, ప్రతిభా పురస్కారాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రతిభకు ఇచ్చే నగదును పెంచి వారికి మరింత ప్రోత్సాహం అందజేస్తామన్నారు.పురస్కారాలను అందుకున్న పలువురు విద్యార్థులు ఇప్పటికే వివిధ హోదాలలో (ఇం జనీర్లు,వైద్యులు) ఉన్నందుకు చాలా సంతోషంగా వుందన్నారు. ఈ అవకాశాన్ని పద్మశాలీయ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తద్వారా విద్యలో మరింతగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సేవా సంఘం విద్యాకమిటీ కన్వీనర్ ఎం.సీ. వెంకటసుబ్బయ్య, రాటాల గోపి, బివి. సుబ్బరాయుడు, పుత్తా శివరామయ్య, బి. వెంకటరామయ్య, జి. వెంకటరమణయ్య, ఎన్. శంకర్, అవ్వారు వెంకటసుబ్బయ్య, జి.సాయికుమార్ పాల్గొన్నారు.

## మహిళలపై అసభ్యకరంగా మాట్లాడిన
## వారిపై కేసులు నమోదు చేయాలి

రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త

అమరావతి మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ టిడిపి, జనసేన మహిళా నేతలు ఆదివారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు పై కేసులు నమోదు చేయాలని మహిళా నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు డి. వాణి వర్మ, బాలరాజు సుభద్ర, అనిత తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న మహిళా నేతలు



రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా
నందలూరు, ఓబులవారిపల్లె,
రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్
కడప జిల్లా
మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్,
మైలవరం, సికెదిన్నె, కొండాపురం
ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086